ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ప్రజా సేవలు - ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సేవలు – ప్రభుత్వ సహాయ కార్యదర్శుల సాధారణ పూల్ - శ్రీ జి. రామ సుబ్బయ్య, ప్రభుత్వ సహాయ కార్యదర్శి – విధులలో చేరడమైనది –నియామక ఉత్తర్వులు – జారీ.

---

సాధారణ పరిపాలన (అ.గో.- ఎఫ్) శాఖ

జీ.ఓ. ఆర్ టి సంఖ్య: 1214 తేదీ: 04.06.2019.

క్రింది వాటిని పరిశీలించండి:-

1. ఓ.ఓ ఆర్ టి సంఖ్య1317, సాధారణ పరిపాలన (రాజకీయ .ఎ) శాఖ, తేదీ. 25.05.2019.
2. శ్రీ జి. రామ సుబ్బయ్య, ప్రభుత్వ సహాయ కార్యదర్శి, విధులకు నివేదన తేది 30.05.2019 A.N.

-0-

**ఉత్తర్వులు:**

పై ఒకటవ నిర్దేశంలో, సాధారణ పరిపాలన (రాజకీయ .ఎ) శాఖ వారు మాతృ శాఖకు అప్పగించిన శ్రీ జి. రామ సుబ్బయ్య, ప్రభుత్వ సహాయ కార్యదర్శి గారు సాధారణ పరిపాలన (ఎస్.సి.ఎఫ్) శాఖ లో తేదీ 30.05.2019 సాయంత్రమున విధులలో చేరినారు. దరిమిలా, సాధారణ పరిపాలన (ప్రోటోకాల్) శాఖలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ సహాయ కార్యదర్శి పదవిలో వీరిని నియమించడమైనది. ఈ నియామక ఉత్తర్వులు తక్షణమే అమలులోనికి వచ్చినవి.

2. పై అధికారి ఈ శాఖలో విధులలో చేరిన తేదీ 30.05.2019 సాయంత్రము నుండి వారిని ఆ శాఖలో విధులలో చేర్చుకునే తేదీ వరకు ఉన్న కాల పరిధిని ఫండమెంటల్ రూల్స్ లోని 9(6)(బి)(13) నిబంధన ప్రకారం ప్రభుత్వ సహాయ కార్యదర్శి క్యాటగిరిలో తప్పనిసరి నిరీక్షణ కాలముగ పరిగణించడమైనది.

3. పై ఉత్తర్వులకు అనుగుణంగా సాధారణ పరిపాలన (ఎస్టాబ్లిష్మెంట్-I) శాఖ వారు తగు చర్యలు తీసుకొనగలరు.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

శ్రీ జి. రామ సుబ్బయ్య, ప్రభుత్వ సహాయ కార్యదర్శి గారికి
సాధారణ పరిపాలన (ఎస్టాబ్లిష్మెంట్/ రాజకీయ .ఎ) శాఖ వారికి
సాధారణ పరిపాలన( ఎస్.సి. డి) శాఖ వారికి
చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, ఇబ్రహీంపట్నం విజయవాడ వారికి .
సహాయ చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, సచివాలయము శాఖ, వెలగపూడి వారికి.
నకలు క్రింది వారికి:
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ) వ్యక్తిగత సిబ్బంది వారికి
ఎస్.ఎఫ్./ ఎస్.సి.

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి (అ.గో.)